

తెలుగు దిన పత్రిక

# ప్రజా జ్యోతి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

## నిజామాబాద్

ఆదివారం 07 ఏప్రిల్ 2024 పేజీలు 8


## డి ఈ ఓ పై కలెక్టర్ కు ఫిర్యాదు

### దుర్గా ప్రసాద్ తీరుపై సిబ్బంది అసంతృప్తి

**నిజామాబాద్ అర్బన్, ప్రజాజ్యోతి, ఏప్రిల్ 06:** జిల్లా విద్యాశాఖ అధికారి దుర్గాప్రసాద్ పై సొంత శాఖ సిబ్బంది బహిరంగా ఆరోపణలకు దిగారు. ఏకంగా డి ఈ ఓ పై జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంత్ కు ఫిర్యాదు చేశారు. ఉద్యోగుల ఐకాస జిల్లా చైర్మన్ అలుక కిషన్ ఆధ్వర్యంలో శనివారం కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతును కలిసి ఫిర్యాదు అందజేశారు. సత్వరమే ఆయనపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సోమవారం ధర్నా చేస్తామని వారు స్పష్టం చేశారు.

మిగతా 2లో..

# వారసులు వస్తున్నారు





### బాన్స్వాడలో భాస్కర్ రెడ్డి శకం

### అన్ని పార్టీల్లోనూ వారసుల అంశం

### వారసుల్ని ప్రకటించిన పోచారం

(బాన్సువాడ, ప్రత్యేక ప్రతినిధి – ప్రజాజ్యోతి – కె.పండరినాథ్)

రాజరిక వ్యవస్థ రద్దయింది. ప్రజాస్వామ్యం పరిధిలో పరిదవిల్లుతోంది. ఇంకా రాచరిక పోకడలనే అవలంభిస్తున్నారు. రాజుల కాలంతో తమ సంతతిని పాలకునిగా పట్టాభిషేకం చేసేవారు. ప్రస్తుత రాజకీయ వ్యవస్థలోనూ ఇదే పద్ధతిని అవలంబిస్తున్నారు. ప్రజాసేవ ముస్తుగులో రాజకీయ నాయకులుగా పదవులు అనుభవిస్తున్న వారు తమ కుటుంబాల్లోనూ వారిని రాజకీయ వారసులుగా ప్రకటిస్తూ ప్రజలపై పెత్తనాన్ని చలాయిస్తున్నారు. ఇది ప్రజా పాలనకు విరుద్ధమైనప్పటికీ నేరుగా వచ్చే వాటికోసం చాపుటకు అలవాటైన వారు బానిసలుగా మారుతున్నారు. నియోజకవర్గాల్లో ప్రజాప్రతినిధిగా ఉంటున్న నాయకులు ద్వితీయ శ్రేణి నాయకులను వేయడం లేదు వారే పరంపరంగా పదవులను అనుభవిస్తున్నారు వారి కుటుంబంకులను రాజకీయ ఎదుగుదలను బాటలు వేస్తున్నారు

మిగతా 2లో..

## జర్నలిస్టులకు టోపీ లు అందజేత..

### జర్నలిస్టులకు సేవ చేసే అవకాశం రావడం నా అదృష్టం..

### డాక్టర్ కవిత రెడ్డి..





**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి ఏప్రిల్ 06:** విధి నిర్వహణలో ఎప్పుడు బిజీగా ఉండే జర్నలిస్టులకు ఎండ నుంచి కాపాడెందుకు నా వంతు సేవ చేసే అవకాశం రావడం నా అదృష్టమని డాక్టర్ కవిత రెడ్డి అన్నారు. శనివారం నిజామాబాద్ ప్రెస్ క్లబ్ లో అధ్యక్షులు అంతడుపుల రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి బైరి శేఖర్ అధ్వర్యంలో డాక్టర్ కవిత రెడ్డి హెల్త్ ఫౌండేషన్ అధ్వర్యంలో టోపీ లు అందజేశారు. జర్నలిస్టు కుటుంబాల మహిళల కోసం వంద రూపాయల

మిగతా 2లో..

## పాత్రికేయులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకోవాలి

### -జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు

నిజామాబాద్ , ఏప్రిల్ 06 ( ప్రజాజ్యోతి )



పోలింగ్/కౌంటింగ్ కవరేజ్ కోసం ఎలక్షన్ కమిషన్ ద్వారా మీడియా పాసులు (అథారిటీ లెటర్స్) పొందనున్న మీడియా ప్రతినిధులకు ప్రస్తుత పార్లమెంటు ఎన్నికల్లో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఎన్నికల సంఘం అనుమతించిందని కలెక్టర్ రాజీవ్ గాంధీ తెలిపారు. అయితే పోలింగ్ రోజున పోలింగ్ కేంద్రాలకు వెళ్లి ఓటు వేసేందుకు వీలుపడని వారు పోస్టల్ బ్యాలెట్ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన సూచించారు. ఈ నెల అనగా ఏప్రిల్ 20వ తేదీ లోపు సంబంధిత శాసనసభ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల్లో సమర్పించే ఫారం -12 (డీ)లను మాత్రమే పరిగణలోకి తీసుకుని పోస్టల్ బ్యాలెట్ కు అవకాశం కల్పించడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఫారం -12 (డీ) దరఖాస్తులు నోడల్ అధికారి

మిగతా 2లో..

## నిజామాబాద్ కేంద్రీయ విద్యాలయంలో అదనపు సెక్షన్లు మంజూరు చేయండి

### కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ కు లేఖ రాసిన ఎంపీ అర్వింద్



**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి ఏప్రిల్ 06:** నిజామాబాద్ కేంద్రీయ విద్యాలయ భవన నిర్మాణాన్ని ఇటీవల ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారు వర్చువల్ పద్ధతిన ప్రారంభించిన సంగతి తెలిసిందే. గత కొన్నేళ్లుగా నాగారంలోని డైట్ కళాశాలలో తాత్కాలికంగా కొనసాగుతున్న నిజామాబాద్ కేంద్రీయ విద్యాలయం, భవన నిర్మాణ పనులు పూర్తి చేసుకోవడంతో ఏప్రిల్ ఒకటి నుండి కొత్త భవనంలోకి మారిందని, ప్రస్తుతం ఉన్న తరగతులకు ఒక సెక్షన్ మాత్రమే ఉందని, కావున రెండో సెక్షన్ మంజూరు చేసినచో మరింత మంది విద్యార్థులకు ఈ ప్రతిష్టాత్మక విద్యాసంస్థలో విద్యనభ్యసించే అవకాశం

మిగతా 2లో..

## క్వింటాల్ కు రూ.500 బోనస్ ఇవ్వాలి అని బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ డిమాండ్

### సర్కారుపై పిడికిలి బిగించి కొట్లాడుదాం..




**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి ఏప్రిల్ 06:** వరికి క్వింటాల్ కు అదనంగా రూ.500 బోనస్

మిగతా 2లో..

## చేపూర్ గ్రామంలో మైనర్ బాలికపై అత్యాచారం

### మూడు నెలల గర్భం దాల్చిన బాలిక

### ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన

### నిందితుడిపై ఫోక్సో చట్టం నమోదు చేసిన పోలీసులు

మిగతా 2లో..

# పార్లమెంట్ ఎన్నికలలో నిర్వహించే విధులపైన శిక్షణ



**సిరికొండ,ఏప్రిల్ 06 (ప్రజా జ్యోతి) శ్రీనివాస్**
మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో శనివారం అథర్ పోలింగ్ ఆఫీసర్ల కు పార్లమెంట్ ఎన్నికలలో నిర్వహించే విధులపైన ఒక్క రోజు శిక్షణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల ట్రైనర్ వై.వంశీ కృష్ణ ముఖ్య అతిధిగా హాజరై ఎన్నికల విధులు,రూల్స్,రెగులేషన్స్,కనీస వసతులు తదితర అంశాల పైన శిక్షణ అందించారు.ఈ కార్యక్రమంలో స్థానిక తహశీల్దార్ బి.రవీందర్ రావు,మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ కె.గంగరాజం,ఏఆర్ఐ నాగన్న,మండల ఓపివో లు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ జండా ఆవిష్కరణ



**సిరికొండ, ఏప్రిల్ 06 (ప్రజా జ్యోతి) శ్రీనివాస్**
మండలంలోని చిన్న వాల్గోట్,మరియు అన్ని గ్రామాలలో శనివారం రోజు బిజెపి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ.... రానున్న ఎన్నికలలో బిజెపి ప్రభుత్వంను తప్పక గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవం జరిపిన ఐదవ డివిజన్ నాయకులు

**నిజామాబాద్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 06:**
భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ ఆదేశాల మేరకు భారతీయ జనతాపార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నిజామాబాద్ నగరంలోని 5 వ డివిజన్ బోర్గం పి లో జెండా ఆవిష్కరణ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా నాయకులు రాజశేఖర్ రెడ్డి, యాదల నరేశ్ , సీనియర్ నాయకులు తోట శాస్త్రి, తోపారం భాస్కర్,రచ్చ ఆనంద్, చిట్టి పండరి,దండు శ్రీకాంత్ కురుమ,కిరణ్, శ్రీకాంత్ రెడ్డి,రమాకాంత్, కామార్తి సాయి తదితరులు పాల్గొన్నారు.



# ఇందూర్ జిల్లాలో ఘనంగా బిజెపి పార్టీ ఆవిర్భావదినోత్సవ వేడుకలు

**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి ఏప్రిల్ 06:**
భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి అధ్యక్షతన బిజెపి పథక ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీ ధర్మపురి అరవింద్ గారు, అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా గారలి పాల్గొనడం జరిగింది,బిజెపి కీ మూలం అయినా జనసంఘ్ వ్యవస్థాపకులు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ, దీనదయాల్ ఉపాధ్యాయ,అటల్ జీ, అద్వానీల వారి ఆశయాలను, వారి పోరాట త్యాగాలను





స్మరించుకుంటు బిజెపి జెండా ఆవిష్కరించడం జరిగింది, అనంతరం ధన్ పాల్ గారు 34వ డివిజన్ మిర్చికాంపౌండ్ లో బిజెపి నాయకులు, కార్యకర్తలతో కలిసి జెండా ఆవిష్కరించడం జరిగింది అనంతరం మీడియాతో మాట్లాడుతు భారతీయ జనతా పార్టీ కార్యకర్తలకు, నాయకులకు, అభిమానులకు అందరికి పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతు,భారతీయ జనతా పార్టీ ఈ రోజు రాజకీయంగా ఎదురులేని శక్తిగా ఎదిగింది అంటే కారణం 7 దశబ్దల నుండి ఎందరో మహనీయుల జీవితాల త్యాగ ఫలం అని జాతియోద్యమ నాయకులు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ గారు 1951 లో మొదట జన సంఘ్ స్థాపించడం జరిగిందని భారతీయ జనసంఘ్కు సిద్ధాంతాలు లేవన్నవారి నోర్లు మూయించడానికి ఏకాత్మతా మానవతా వాదం అనే సిద్ధాంతాన్ని ప్రతిపాదించిన నాయకుడు దీన దయాల్ ఉపాధ్యాయ అని,దీనదయాల్ జీ ఆశించినట్టుగా చిట్టచివరి పేదోనికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించాలన్న సంకల్పంతో ఈ భారత దేశాన్ని శక్తివంతమైన, సౌభాగ్యమైన దేశంగా, ప్రపంచ దేశాలలో విశ్వగురువుగా నెలబెట్టాలనే ఆశయంతో, జాతీయ పునరనిర్మాణం లక్ష్యంగా 1980 ఏప్రిల్ 6 న భారతీయ జనతా పార్టీని స్థాపించడం జరిగిందని,ఈ రోజు భారతీయ జనతా పార్టీకి రాత్రికి, రాత్రే వచ్చిన విజయం కాదని,ఈ విజయాల వెనుక ఎందరో మహనీయుల బలిదానాలు, నమ్మిన సిద్ధాంతం కోసం,కాషాయ జెండా పట్టుకొని అలుపెరగని పోరాటాలు చేస్తూ ఎన్ని అణచివేతలకు గురి చేసిన, ఎంతో మంది ప్రాణాలు కోల్పోయిన, భారత్ మాతాకీ జై, జై శ్రీరామ్ అంటూ 7 దశబ్దలుగా ఎందరో నాయకుల, కార్యకర్తల పోరాట ఫలితం ఈ రోజు అధికారంలో కూర్చోబెట్టాయని,2 సిట్లతో మొదలై ఈ రోజు 300 పైగ సీట్లు సాధించి ఏకగ్రీవంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేవిధంగా ఎదగడం జరిగిందని,ఒక సామాన్య కుటుంబం లో పుట్టి చాయ్ అమ్ముకున్న వ్యక్తిని కూడా ఈ రోజు దేశ ప్రధానిగా చేసిన ఘనత కేవలం భారతీయ జనతా పార్టీకే దక్కుతుంది, కుల, మత, లింగ వివక్షత లేకుండా అన్ని వర్గాల సంక్షేమం , అభివృద్ధి కోసం పని చేస్తున్న ఏకైక పార్టీ బిజెపి అని,గత 10 ఏళ్ల నరేంద్రమోదీ మన బిజెపి పరిపాలన చూస్తే అనేక విప్లవత్మక విజయాలు సాధించడం జరిగిందని అయోధ్య రామ మందిర నిర్మాణం,370 ఆర్టికల్ రద్దు చట్ట సభల్లో మహిళా రిజర్వేషన్,CAA,త్రిబుల్ తలాక్ రద్దు,ఈ దేశంలో అట్టడుగు స్థాయి పేదలకు సంక్షేమ ఫలాలు అందించాలనే దీన్ దయాల్ జీ ఆకాంక్షలకు అనుగుణంగా ఈ దేశ ప్రజల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలు తీసుకురావడం జరిగిందని,ప్రధానమంత్రి అవస్ యోజన,గరీబ్ అన్న కళ్యాణ్ యోజన,ఆయుష్మాన్ భారత్ పసల్ భీమా యోజన,ఉజ్వల యోజన,సూకన్య సమృద్ధి యోజన,ముద్ర లోన్స్,కరోనా వాక్సిన్,ఇలా అనేక సంక్షేమ పథకాలు తీసుకురావడం జరిగిందని, వికసిస్తున్న భారత దేశంలో మనం సాధించిన విప్లవత్మక విజయాలు ఎన్నో ఉన్నాయి కానీ ఇంకా సాధించవలసినవి కూడా చాలా ఉన్నాయని,ఈ భారత దేశాన్ని విశ్వగురువుగా నిలబెట్టాలన్న శ్యామప్రసాద్ ముఖర్జీ, దీనదయాల్ ఉపాధ్యాయ, అటల్ జీ అద్వానీలా కల సాకారం చేయాలన్నా,ఈ దేశాన్ని అఖండ భారతంగా తీర్చిదిద్దలన్న, మరో సారి కేంద్రంలో బిజెపి సర్కార్ అధికారంలోకి రావాలి ఈ ఇందూర్ గడ్డపై కూడా మరోసారి కాషాయ జెండా ఎగురవేయాలని కాబట్టి ఈ సందర్భంగా ప్రతి కార్యకర్త కంకణ బద్దులై ఒక ప్రతిజ్ఞ తీసుకొని వారి బూత్ లలో 300 ఓట్లు అధిక్యం వచ్చేలా కష్టపడి పని చేయాలని,పిలుపునిస్తూ అనంతరం కార్యకర్తల్తో కలిసి టిఫిన్ బైఠక్ పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు,కార్పొరేటర్స్,మండల నాయకులు,బూత్ అధ్యక్షులు కార్యదర్శులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలలో త్రాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు చేపట్టాలి

**రెంజల్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 06 :**
వేసవికాలంలో గ్రామాలలో త్రాగినీటి ఎద్దడి ఏర్పడకుండా చర్యలను చేపట్టాలని మండల ప్రత్యేక అధికారి, జిల్లా వ్యవసాయ అధికారి వాజిద్ హుస్సేన్ అన్నారు. శనివారం రెంజల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శంకర్ అధ్యక్షతన గ్రామ ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు గ్రామాలలో త్రాగునీటి ఎద్దడి రాకుండా ఎప్పటికప్పుడు చర్యలు చేపడుతూ, ప్రజలకు తాగునీరు అందించేలా ప్రణాళికలను



సిద్ధం చేసి ఉంచాలన్నారు. గ్రామాలలో ప్రత్యేక అధికారులు ఎప్పటికప్పుడు వాటర్ ట్యాంకులను, లీకేజీలను, బోరు మోటార్లను సిబ్బందితో పరిశీలిస్తూ సమస్య రాకుండా చూడాలన్నారు. ఈ సమావేశంలో తహసిల్దార్ కలీం, ఎంపీవో గౌస్ ఉద్దీన్, సూపరింటెంట్ శ్రీనివాస్, ఆర్డబ్ల్యూఎస్ డీఈ మున్ని నాయక్, గ్రామ ప్రత్యేక అధికారులు, గ్రామపంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# బోర్గం,రెంజల్,అంబేద్కర్ నగర్ వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**రెంజల్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 06 :**
రైతులు ఆరుగాలం పండించిన వరి ధాన్యాన్ని దళారుల అమ్మి మోసపోవద్దని ఐకెపి ఎపిఎం చిన్నయ్య అన్నారు . మంగళవారం రెంజల్ మండలంలోని బోర్గం, అంబేద్కర్ నగర్, రెంజల్ గ్రామాలలో ఐకెపి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ప్రభుత్వం ఏర్పాటుచేసిన ఏ గ్రేట్ ధర 2203 రూపాయలు, బి గ్రేడ్ రకానికి 2103 రూపాయలు మద్దతులను ప్రకటించడం జరిగిందని, రైతులు కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యాన్ని విక్రయించుకోవాలన్నారు. దళారులకు అమ్మి రైతులు మోసపోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో ఐకెపి మండల అధ్యక్షురాలు లక్ష్మి, సమైక్య మండల సభ్యులు మాధవి, స్వరూప, సీసీలు కృష్ణ, శ్యామల, భాస్కర్, రాజయ్య శివకుమార్, సునీత, కంప్యూటర్ ఆపరేటర్ తస్లీమ్, రైతులు, మహిళా సమైక్య సభ్యురాలు, సిబ్బంది రైతులు తదితరులు ఉన్నారు.



# త్రాగునీటిపై గ్రామ ప్రత్యేక అధికారులతో సమావేశం

**బోధన్. మార్చి 6 ( ప్రజా జ్యోతి )**
ప్రస్తుత వేసవికాలం దృష్టిలో పెట్టుకొని గ్రామాలలో మంచినీటి సమస్య లేకుండా చూసుకోవాలని బోధన్ మండల ప్రత్యేక అధికారి ఉదయ్ కుమార్ సూచించారు బోధన్ మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడారు బోధన్ మండలం మరియు సాలూర మండలంలో మంచినీటి సమస్య తలెత్తకుండా చూసుకోవాలని గ్రామ ప్రత్యేక అధికారులకు సూచించారు ఇది నా గ్రామంలో మంచినీటి సమస్య ఉంటే వెంటనే పై అధికారులకు తెలియజేసి సమస్య పరిష్కరించుకోవాలన్నారు ప్రస్తుత వేసవికాలం దృష్ట్యా నీటిని పొదుపుగా వాడుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు ఈ కార్యక్రమంలో సాలూరు మండల ప్రత్యేక అధికారి బోధన్ ఎంపీడీవో వెంకటేశ్వర్ జాదవ్ గ్రామ ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.



# సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన



**రెంజల్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 06 :**
సైబర్ అంబాసిడర్ ప్లాట్ ఫామ్ పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని ఏఎస్ఐ ప్రభాకర్ కల్పించారు. శనివారం రెంజల్ మండలంలోని దూపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాన్ని కల్పించారు. ఇటీవల కాలంలో విద్యార్థులు మొబైల్ వాడకం వల్ల చాలా సైబర్ నేరాలకు గురవుతున్నారని దానిపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఆన్లైన్ లో జరుగుతున్న మోసాలను మరియు ఆకతాయిలు చేస్తున్నటువంటి వాటి యొక్క పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయురాలు వెంకటలక్ష్మి, పి ఆర్ టి యు సోమలింగం గౌడ్, సాయ రెడ్డి, పోలీస్ సిబ్బంది శృతి, మమత, ప్రవీణ, పాఠశాల ఉపాధ్యాయులు ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో తాగునీటి సమస్య రాకుండా చూడాలి



**ఏర్గట్ల ప్రజా జ్యోతి ఏప్రిల్ 6**
మండలం లోని వివిధ గ్రామాలలో ప్రత్యేక అధికారి శివకృష్ణ (ఆర్మూర్ డి ఎల్ పి ఓ ) తాళ్లా రాంపూర్, దొంచంద గ్రామాలలో ( ఓ హెచ్ ఎస్ ఆర్ ) వాటర్ ట్యాంకులను, నీటి సరఫరా తీరును పరిశీలించి ఇండ్ల యజమానులతో మాట్లాడడం జరిగింది. అనంతరం ఎంపీడీఓ , తహసీల్దార్, ఎంపీఓ , గ్రామపంచాయతీ ప్రత్యేక అధికార్లతో మరియు పంచాయతీ కార్యదర్సులతో సమావేశం నిర్వహించి, వేసవిలో తాగునీటి సమస్య రాకుండా తీసుకోవాల్సిన అన్ని రకాల చర్యల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఎండి యూసుఫ్ ఖాన్,ఎంపీడీవో వెంకటేశ్వర్లు ఎంపీ శివ చరణ్, అన్ని గ్రామాల కార్యదర్శులు. తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలను ఎల్ పరామర్శించిన ఎమ్మెల్యే పైడి

**మాక్లూర్,ప్రజాజ్యోతి,ఏప్రిల్ 06**
బాధిత కుటుంబాలను ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డీ పరామర్శించడం జరిగింది.మండలంలోని ముల్లంగి, అమ్రాద్, బోంకన్ పల్లి,గాలిబ్ నగర్ గ్రామాలకు చెందిన బీజేపి కార్యకర్తల కుటుంబాలను పరామర్శించడం జరిగింది.వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.అన్నీ విధాలుగా అండగా ఉంటానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డీ తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి లతపిర్సింగ్,రాజేశ్వర్,తదితరులు పాల్గొన్నారు.



# నన్ను ఆశీర్వదించండి సైనికుడిలా మీకు పని చేస్తాను

## పార్లమెంటరీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్



**సిరికొండ ఏప్రిల్ 6 ప్రజా జ్యోతి శ్రీనివాస్**
రానున్న ఎన్నికలలో తనను ఆశీర్వదించి గెలిపిస్తే తాను ప్రజలకు సైనికుడి లాగా సేవ చేసుకుంటారని పార్లమెంటరీ టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు శనివారం మండల కేంద్రంలోని కేజీ దాస్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన పార్లమెంటరీ ఎన్నికల సన్నాహక సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాల బిహెరీస్ పాలనలో ఇటు చూసిన అభివృద్ధి కనిపిస్తుందని అంతకుముందు పది సంవత్సరాల కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు చేసింది ఏమిటో ఒక్కసారి గ్రహించాలని అదే టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సిరికొండ మండలానికి 350 కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి పనులు చేపట్టామని ఆయన తెలిపారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 100 రోజుల్లో 6 గ్యారంటీలు నెరవేరుస్తామని వృద్ధులకు మహిళలకు వికలాంగులకు వితంతువులకు పెన్షన్ విషయంలో మోసం చేశారని రైతుబంధు ఇప్పటివరకు కేవలం 5 ఎకరాల లోపు ఉన్న వారికి మాత్రమే ఖాతాలలో జమ చేశారని మిగతా వారికి రైతుబంధువు సేలేదని రైతుబంధు బదులు రైతు భరోసా 15000 రూపాయలు అందజేస్తామని చెప్పి ప్రగల్బాలుపలికారు తప్ప చేసింది ఏమీ లేదని రానున్న ఎన్నికలలో తనను భారీ మెజారిటీతో గెలిపిస్తే తాను జిల్లా కేంద్రంతో పాటు మండలంలో సొంత గ్రామంలో ప్రజలకు అందుబాటులో ఉంటానని కేంద్ర ప్రభుత్వం నిధులు తీసుకొచ్చి అనేకమైన అభివృద్ధి కార్యక్రమాలు చేపడతానని హామీ ఇచ్చారు టిఆర్ఎస్ కార్యకర్తలు ఎవరికి భయపడాల్సిన అవసరం లేదని చేను పచ్చగా ఉన్నప్పుడు కంచ వేయలేదని దీనితో అడ్డమైన గాడిదలు వచ్చి మేసి వెళ్ళిపోయాయని పదవుల కోసం ప్రాకులాడే మనస్తత్వం తనకు లేదని ప్రజల అభివృద్ధి తన ధ్యేయంగా భావించే వ్యక్తినని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ దాదన్న గారి విఠల్రావు మాజీ ఎమ్మెల్సీ విజి గౌడ్ ధర్పల్లి జడ్పిటిసి బాజిరెడ్డి జగన్ స్థానిక ఎంపీపీ సంగీత రాజేందర్ మాజీ ఎంపీపీ మంజుల ప్రకాష్ రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షురాలు మంజుల ఎంపీటీసీలు సతీష్ పటేల్ గంగుబాయి మాజీ సొసైటీ చైర్మన్ మైలారం గంగారెడ్డి నర్సారెడ్డి చిన్నారెడ్డి రాజారెడ్డి సురేందర్ మాజీ సొసైటీ వైస్ చైర్మన్ ఆయుత ప్రకాష్ టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు సార్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా బిజెపి పార్టీ ఆవిర్భావ దినోత్సవం



**ముప్కాల్ ప్రజా జ్యోతి:**
మండల కేంద్రం లో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శనివారం రోజు ఉదయం మండల కేంద్రంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ మండల అధ్యక్షుడు గడ్డం సంతోష్ రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు నాయకుడు పద్మ-కిషన్, పార్టీ నాయకులు ముస్కు నర్సయ్య, నాయకుడు సంతోష్,నర్సింగ్ దాస్,సాగర్, మ్యాక నర్సయ్య, కల్లు స్వామి, భూమేశ్వర్, మజిత్, దినేష్, లోక రాములు, శ్రీనివాస్, రాధ కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు బిఆర్ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం



**ఏర్గట్ల ప్రజాజ్యోతి ఏప్రిల్ 06**
కమ్మర్పల్లి మండలంలోని లలిత గార్డెన్ లో నేడు ఎంపీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బిఆర్ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళన సమావేశం ఉదయం 10 గంటలకు కలదు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు పూర్ణానందం మాట్లాడుతూ.... ఏర్గట్ల మండలంలోని అన్ని గ్రామల తాజా మాజీ సర్పంచులు ఎంపీటీసీలు ఉపసర్పంచ్ లు మరియు టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు అందరూ ఇట్టి సమావేశానికి హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరు అని అన్నారు. జరగబోయే ఎంపీ ఎలక్షన్ లో బాజిరెడ్డి గోవర్ధన్ ని అత్యధిక మెజార్టీతో గెలిపించి పార్లమెంటుకు పంపుదాము అని అన్నారు. అదేవిధంగా ప్రతి ఒక్క బీఆర్ఎస్ కార్యకర్త ఒక సైనికులు లాగా ఎన్నికల్లో పనిచేసి మాజీ మంత్రివర్యులు వేముల ప్రశాంత్ రెడ్డి పార్టీ ఏ ఆదేశాలిచ్చిన తూచా తప్పకుండా అమలు చేసి బాజి రెడ్డి గెలుపుకు అహర్నిశలు శ్రమించి కష్టపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు ఎంపీపీ జడ్పిటిసి, ఎంపిటిసి, బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పల్లి ఫారం గ్రామపంచాయతీలో బోధన్ డి ఎల్ పి ఓ ఆకస్మిక తనిఖీ.

**కోటగిరి, ఏప్రిల్ 6, ప్రజా జ్యోతి,**
పోతంగల్ మండల పరిధిలోని జల్లపల్లి ఫారం గ్రామపంచాయతీ కార్యాలయాన్ని బోధన్ డి.ఎల్. పి.ఓ. సాయిబాబా తనిఖీ చేశారు. అదే గ్రామానికి చెందిన వ్యక్తి ఆర్ టి.ఐ. యాక్ట్ ద్వారా 2019 నుండి 2024 వరకు గ్రామంలోని చేసిన పనులపై పూర్తి సమాచారం అందించాలని దరఖాస్తు చేసుకోగా డిపిఓ ఆదేశాల మేరకు గ్రామపంచాయతీలోని రికార్డులను తనిఖీ చేసి దరఖాస్తుదారుడు అడిగిన సమాచారం ప్రకారం, పూర్తి వివరాలను సేకరించి సంబంధిత పనులు చేపట్టిన రికార్డులను వారం రోజుల్లో డి. ఎల్. పి. ఓ. కార్యాలయంలో అందజేయాలని గ్రామ పంచాయతీ కార్యదర్శి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ మారుతి గ్రామపంచాయతీ కార్యదర్శి రాజేశ్వరి, తదితరులు ఉన్నారు.



# సంతోష్ ని ఘనంగా సన్మానించిన బిజెవైయం



**ముప్కాల్ ప్రజా జ్యోతి:**
బీజేపీ యువ మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నాయకుడు సంతోష్ ని రాష్ట్ర బిజెపి పార్టీ నియమించినట్లు మండల అధ్యక్షులు గడ్డం సంతోష్ తెలిపారు. ఈ సందర్బంగా సంతోష్ ని బాల్కొండ నియోజకవర్గ బిజెవైఎం మండల స్థాయి అధ్యక్షులు అందరు కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ పార్టీ తనపై పెట్టిన ఈ బాధ్యతలను సక్రమంగా నెరవేరుస్తానని, అందరిని కలుపుకుని పని చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో బిజెవైఎం అధ్యక్షులు దినేష్, సతీష్,ప్రశాంత్, శ్రీకాంత్, మధు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# మినరల్ వాటర్ సౌకర్యం అందరికి కల్పించాలి

**ముప్కాల్ ప్రజా జ్యోతి:**



మండల కేంద్రంలోని (ఎంపీడీవో) మండల అభివృద్ధి కార్యాలయంలో శనివారం రోజు ఉదయం పంచాయితీ సెక్రటరీలతో త్రాగునీటి సమస్య 'మినరల్ వాటర్' సౌకర్యం గ్రామస్తులకు కల్పించేలా ఉన్నతాధికారుల ఆదేశాలనుసారం సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని ఎంపీడీవో మహమ్మద్ ముజాఫరోద్దీన్ తెలిపారు.ఇట్టి సమావేశంకు ముఖ్యఅతిథిగా మండల స్పెషల్ ఆఫీసర్ అసిస్టెంట్ డైరెక్టర్, ల్యాండ్ సర్వేయర్ అధికారి సీహెచ్.శ్రీనివాసులు హాజరయ్యారని పేర్కొన్నారులి. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వనజ రాణి, ఎంపీడీవో మహమ్మద్ ముజాఫరోద్దీన్, డిప్యూటీ తహశీల్దార్ శ్రీకాంత్, ఎంపీవో భరత్ చంద్ర, ఆర్ ఐ గంగారాం, ఆయా గ్రామాల పంచాయతీ సెక్రటరీలు విజయ్ కుమార్, శ్రీనివాస్, శంకర్, హన్మాండ్లు, గౌతమి, రాజ్యలక్ష్మి, భరత్ స్వరూప్ తదితరులు పాల్గొన్నారు.

# కోటగిరి మండల కేంద్రంలో రైతులకు సన్నవర్ కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి



**కోటగిరి ,ఏప్రిల్ 6, ప్రజా జ్యోతి.**
కోటగిరి మండల కేంద్రంలో సుమారు 100 ఎకరాల విస్తీర్ణంలో పొద్దుతిరుగుడు పంట పండించిన రైతులకు కొనుగోలు కేంద్రం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం ,వ్యవసాయ అధికారులు పంట మార్పిడి చేసుకుంటే చాలా లాభాలు ఉన్నాయని చెప్పడంతో పలువురు రైతులు ఈ యాసంగి లో సన్నవర్ పొద్దుతిరుగుడు పంటను పండించారు . పంట మార్పిడితో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని రైతులు తమ ఆవేదనను వ్యక్తపరుస్తున్నారు. గతంలో కూడా కోటగిరి మండలం ఎత్తోండ లో పొద్దుతిరుగుడు కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశారని అప్పుడు కూడా అనేక ఇబ్బందులు ఎదుర్కొన్న సందర్భాలు ఉన్నాయని, ప్రస్తుతం వరి వేసుకున్న రైతులు మా కంటే బాగుగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ఆ రైతుల ధాన్యం వెంట వెంటనే కొనుగోలు చేస్తున్నారని, కానీ పంట మార్పిడి చేసిన మాకు మాత్రంన్యాయం జరగడం లేదనిచేయడం తిండి ,నిద్ర పొద్దు తిరుగుడు పంట కుప్పల వద్దనే రైతుల నిత్యం ఉండడం పట్ల ఆందోళన చెందుతున్నారు. పోతంగల్ మండలం హెగడోలి గ్రామంలో పొద్దుతిరుగుడు కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశారని కోటగిరి మండల కోటగిరిగ్రామస్తులు కొనుగోలు కేంద్రాలకు సైతం వెళ్లి అడగ గా మా గ్రామానికి సరిపడా బస్తాలు లేవని వేరే గ్రామం నుంచి ఎందుకు తీసుకుంటామని వారు చెప్పడం జరిగిందని వ్యవసాయ అధికారులు సైతం ఏం పట్టించుకోకపోవడం గమనార్హం ఓ పక్క రైతుకు రాజు చేస్తానన్న ప్రభుత్వం ఇలా రైతును నట్టేట అనేక కష్టాలు పడుతూ ఉంటే నాయకులకు అన్నదాత ఇబ్బందులు అర్థం కావడం లేదా వ్యవసాయ శాఖ కనీసం పంట మార్పిడి చేసిన రైతును పలకరించిన పాపాన పోలేదు పంట కోసి సుమారు 25 రోజులు కావస్తున్న అడిగిన నాథుడే లేదని, ఇప్పటికే చీమలు పట్టి గింజలు నూనె శాతాన్ని తగ్గించేస్తున్నాయని రైతులు తమ ఆవేదనను ఎవరికి చెప్పుకోవాలో అర్థం కావడం లేద న్నారు ఇప్పటికైనా. నాయకులు వ్యవసాయ అధికారులు పంట మార్పిడి చేసిన రైతులకు ప్రోత్సహించాలి కానీ ఇలా నిరుత్సాహానికి గురి చేస్తే భవిష్యత్తులో పంట మార్పిడి చేసే అవకాశాలు తగ్గిపోతాయని రైతులు వెంటనే కొనుగోలు కేంద్రాన్ని కోటగిరి లో ఏర్పాటు చేయాలని లేనిచో సోమవారం ఉదయం నుండి స్థానిక అంబేద్కర్ వద్ద పెద్ద ఎత్తున ధర్నా చేపడతామని రైతులు తెలిపారు .

## ఘనంగా బీజేపీ అవిర్భవ దినోత్సవం



**మాక్లూర్,ప్రజాజ్యోతి,ఏప్రిల్ 06**
మాక్లూర్ మండల కేంద్రంలో ఘనంగా బీజేపీ ఆవిర్భవ దినోత్సవ వేడుకలు జరిగాయి.పార్టీ జెండాను ఆవిష్కరించారు.రాబోవు ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటడం పక్క అని తెలిపారు. దేశ అభ్యునతి కోసం నరేంద్ర మోడీ కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు సురేష్ నాయక్,అనిల్,హన్మ గౌడ్,రవి యాదవ్,నరేష్ గౌడ్,వినోద్,గంగాధర్,రమణ, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పరామర్శ



**నందిపెట్, (ప్రజాజ్యోతి):**
నందిపేట్ మండల కేంద్రంలో మృతి చెందిన మహేష్ యాదవ్, జెడ్పిటిసి, ఎర్రం యమునా ముత్యం, సుభాష్ గౌడ్ కుటుంబాలను ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి శనివారం పరామర్శించారు. ప్రతి ఒక్కరికి బిజెపి పార్టీ తరఫున, తన యొక్క సేవలు అందిస్తానని పేర్కొన్నారు. సెజ్ ఫ్యాక్టరీలో పనిచేస్తు మహేష్ యాదవ్ కుక్క కాటుతో ఇటీవల మృతి చెందడంతో అతని కుటుంబానికి అన్ని విధాలుగా తోడ్పడును అందిస్తాను అని భరోసా ఇచ్చారు. అవసరమైతే ప్రభుత్వం ద్వారా ఉపాధి చూపే విధంగా కృషి చేస్తాను అని ఎమ్మెల్యే అన్నారు . అలాగే మాజీ సర్పంచ్ బండి రామా గౌడ్ కొడుకు సుభాష్ గౌడ్ ను శనివారం పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు సాయిరెడ్డి, ఎంపిటిసి రాజు, బిజెపి కార్యదర్శి సాయికుమార్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు నాగ సురేష్, కస్తూరి గంగాధర్, చిన్న రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంజన్న మహా పూజ

**సిరికొండ, ఏప్రిల్ 06 ప్రజా జ్యోతి శ్రీనివాస్**
మండలంలోని కొండూరు గ్రామంలో హనుమాన్ మాల ధారణ స్వాములు అంజన్న మహా పూజ ను శనివారం గురుస్వామి బండి నరేష్,బండ చిన్నారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్వాములు ముందుగా నిష్ఠతో అంజన్న పూజ ను నిర్వహించారు. అరటి చెట్టుతో పందిరి వేసి అంజన్న విగ్రహానికి అభిషేకాలు చేసి పెట తుల్లి ఆటలు ఆడారు.అనంతరం భిక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ స్వాములు పాల్గొన్నారు.



## గ్రామాలలో త్రాగునీటి సమస్యలపై దృష్టి సారించాలి నివారణకు చర్యలు తీసుకోగలరు.

డి.ఎల్.పి.ఓ. సాయి బాబా.



**కోటగిరి, జనరల్ 6, ప్రజా జ్యోతి,**
కోటగిరి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బోధన్ డివిల్పిఓ త్రాగునీటి నీటి పై తడి చెత్త పొడి చెత్త పై గ్రామపంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సమావేశం సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామంలోని ఎండాకాలం ఉన్నందున నీటి ఎద్దడి రాకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఉదయం 8 గంటల సమయంలో గ్రామంలోని 10 ఇండ్లను తనిఖీ చేసి తడి చెత్త పొడి చెత్త పై ఇంటి యజమానులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఎండాకాలం ఉన్నందున గ్రామ కార్యదర్శి సెలవులు తీసుకోరాదని సూచించారు. గ్రామాలలోని కార్యదర్శులు సమయపాలన పాటించి పంచాయతీ సిబ్బందికి త్రాగునీటి పై సమస్యలు రాకుండా జాగ్రత్తలు పాటించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.వాటర్ ట్యాంక్ ల వద్ద పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. ప్రతి నెల గ్రామాలలో 10 రోజులకు ఒక్కసారి వాటర్ ట్యాంకులను, సాంప్ హౌస్ లను శుభ్రపరచాలన్నారు. బహిరంగ ప్రదేశాలలో కిరాణా షాప్ యజమానులు చెత్తాచెదారం వెయ్యకుండా నియమ నిబంధనలు పాటించే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో హాజరైన వారు ఎంపీడీవో కేఆర్. మనోహర్ రెడ్డి, ఎంపీఓ మారుతి గ్రామపంచాయతీ కార్యదర్శులు స్వాతి, ప్రియంక, స్వప్న , నిర్మల ,రాజేశ్వరి, రఘుపతి రెడ్డి, ముజఫర్ బేగ్, చంద్రకాంత్, యాదవ్ ,ఉమాకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## పలు బాధిత కుటుంబాలను పరామర్శించిన ధర్మపురి అరవింద్







**మోర్తాడ్ ప్రజాజ్యోతి ఏప్రిల్ 06**
నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ నిజామాబాద్ బిజెపి అభ్యర్థి మోర్తాడ్ మండలంలోని పలు గ్రామాలలో పలువురిని పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా పలు బాధిత కుటుంబాలను పరామర్శించి సానుభూతి తెలియజేశారు. ఆయన వెంట దోనుపాల్ సూర్యనారాయణ, మల్కన్న గారి మోహన్ రెడ్డి, మండల అధ్యక్షులు పుప్పల నరేష్ తదితరులు ఉన్నారు.

## కోటగిరిలో ఘనంగా బీజేపీ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.



**కోటగిరి, ఏప్రిల్ 6, ప్రజా జ్యోతి.**
కోటగిరి మండల కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను కోటగిరి మండలం బిజెపి పార్టీ అధ్యక్షుడు ఏముల నవీన్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్థానిక బిజెపి లీడర్లు, కార్యకర్తలతో కలిసి పార్టీ వ్యవస్థాపకుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించి బిజెపి పార్టీ ప్రజలకు అందిస్తున్న పాలనను గుర్తు చేశారు. నరేంద్ర మోడీ పాలనలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని ప్రస్తుతం పార్లమెంట్ ఎలక్షన్ ఉన్నందున ప్రజలందరూ మరో మారు నరేంద్ర మోడీ నీ ప్రధాని చేయాలని కృత నిశ్చయంతో ఉన్నారని అన్నారు. పార్టీలకతీతంగా దేశ ప్రజలందరూ నరేంద్ర మోడీకి మద్దతు తెలుపుతుండటం గొప్ప విషయం అన్నారు. ఈసారి నరేంద్ర మోడీ ప్రధాని అయితే అభివృద్ధి చెందిన దేశంగా భారతదేశాన్ని మారుస్తారని చెప్పారు.

## జన జాతర సభకు వెళ్ళిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు

**కోటగిరి, ఏప్రిల్ 6, ప్రజాజ్యోతి,**
కోటగిరి ఉమ్మడి మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు తుక్కుగూడలో జరిగే తెలంగాణ జన జాతర సభకు బయలుదేరి వెళ్లారు. సభకు వెళ్లినవారు కొత్తపల్లి సహకార సంఘ చైర్మన్ డాక్టర్ సునీల్ కుమార్ చౌదరి, మాజీ వైస్ ఎంపీపీ వల్లేపల్లి శ్రీనివాసరావు, ఎంపీటీసీ కేశ వీరేశం, కిసాన్ కేత్ అధ్యక్షులు ఆనంద్, బీమా సాయి రెడ్డి, నజీర్, సాయిబాబా, రాజు, మమ్మద్ ఖాన్, చిన్న అరవింద్, పార్టీ కార్యకర్తలు తదితరులు వెళ్లినారు.

